www.jananinadam.com RNI NO:TGTEL/25/A0870

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

## జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ, అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అనుభవం ఉన్న ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

మంగళవారం 28-07- 2026

సంపుటి : 2 సంచిక : 92

ఆసిఫాబాద్ Asifabad | హైదరాబాద్ Hyderabad | ఎడిటర్ : జాధవ్ రోహిదాస్ Editor: JADAV ROHIDAS | పేజీలు : 04 | వెల: రూ.2.00

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



# విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

2వ పేజీలో...

**ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పథకం ప్రారంభిస్తున్నాం**

**ఖమ్మం,జూలై 27:** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార పథకాన్ని ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి పేర్కొన్నారు.

## పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన

**మోడీ, అమిత్ షాల క్షమాపణలకు పట్టు**


**గందరగోళం మధ్యే సభ ముందుకు పేపర్ లీకేజ్ సవరణ బిల్లు**

**బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్**

**బిల్లు ప్రాధాన్యం దృష్ట్యా చర్చకు అనుమతించిన స్పీకర్**

**విపక్ష సభ్యుల ఆందోళనతో సభను వాయిదా వేసిన స్పీకర్ ఓంబిర్లా**

**న్యూఢిల్లీ,జూలై27:** పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం కొనసాగింది. విద్యార్థులపై కేసులు ఎత్తివేత మొదలు, లాఠీఛార్జికి నిరసనగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఉభయ సభల్లో సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. గందరగోళం మధ్యే ప్రభుత్వం పేపర్ లీకేజీల సవరణ బిల్లును లోక్ సభలో ప్రవేశ పెట్టింది. దీనిపై మాట్లాడేందుకు స్పీకర్ ఆహ్వానించినా విపక్షాలు ముందుకు రాలేదు. నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ)బిల్లును సోమవారం లోక్ సభలో ప్రవేశపెట్టింది.



2వ పేజీలో...

## నీట్ లీకేజీపై విద్యార్థుల పోరాటమే విజయం

**: టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్ 27:** నీట్ లీకేజీపై 36 రోజుల పాటు విద్యార్థులు చేసిన పోరాటం వల్లే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. విద్యార్థుల విజయాన్ని సీఎం రేవంత్ తన ఖాతాలో వేసుకోవడం సరికాదని ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్రమంత్రి రాజీనామాతో పాటు విద్యార్థుల డిమాండ్లకు కేంద్రం అంగీకరించడం వారి ఉద్యమ విజయమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను యువత ప్రశ్నిస్తారనే భయంతోనే సీఎం డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.

## విద్యారంగాన్ని ధ్వంసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**: తక్షణమే విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి**

**: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్**

**: సీఎం రేవంత్ రెడ్డిది 'డైవర్షన్ పాలిటిక్స్...**

**హైదరాబాద్27:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై జెన్-జీ (ఉవని-జి) ప్రశ్నిస్తుందనే భయంతోనే 21 ఏళ్ల వయస్సు అంశంపై సీఎం 'డైవర్షన్ పాలిటిక్స్'.ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 12 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి.యువతపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవిని, రాష్ట్ర విద్యాశాఖను యువకులకు అప్పగించాలి.మాజీ రాష్ట్రపతి డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.జేఎన్‌టీయూ పరిశోధనాత్మక గ్రంథం 'శ్రీమన్ భగవద్గీత' పుస్తకం ఆవిష్కరణ.హైద్రాబాద్ జులై 27;కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీల నుంచి ప్రజల మరియు జెన్-జీ (ఉ

2వ పేజీలో...





## శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు

**పోలీసుల భద్రత కూడా ముఖ్యమే దాన్ని ఎవరికీ నిరాకరించే అవకాశం లేదని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు**

2వ పేజీలో...

**న్యూ డిల్లి జులై 27 :** శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, దాన్ని ఎవరికీ నిరాకరించే అవకాశం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆందోళనలు జరుగుతున్నాయనే కారణంతో పోలీసులు అతిగా బలప్రయోగం చేయడాన్ని సమర్థించలేమని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనల నిర్వహణకు సంబంధించి ఏకరూప మార్గదర్శకాలు రూపొందించే



## ఏం చేస్తారో చేయండి... మా పెద్దిని కాపాడండి"

**వైద్యులకు చేతులెత్తి నమస్కరించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**హైదరాబాద్ 27:** తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి సికింద్రాబాద్ యశోదా దవాఖానకు చేరుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , అందుతున్న చికిత్స గురించి డాక్టర్లతో వాకబు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డికి చికిత్స అందుతున్న ఐసీయూ వార్డుకు చేరుకొని, డాక్టర్లతో కలిసి అక్కడ పెద్దికి అందుతున్న చికిత్స విధానాన్ని పరిశీలించారు.దాదాపు అరగంట సేపు అక్కడే నిలుచుని డాక్టర్లతో చికిత్స అందుతున్న తీరును గురించి క్షుణ్ణంగా ఆరా తీశారు.కాగా పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రపంచ స్థాయి అత్యుత్తమ చికిత్సను అందిస్తున్నామని, అవసరమైన మేరకు విదేశాల నుంచి కూడా డాక్టర్లతో కన్సల్టెన్సీ తీసుకుంటున్నామని డాక్టర్లు తెలిపారు. గుండె ఊపిరితిత్తులు మిగతా అవయవాలు అన్ని పనిచేస్తున్నాయని కాకపోతే కొంత బ్రెయిన్ ఇంకా పునరుత్తేజం చెందాల్సి ఉన్నదని అందుకు మరో 48 గంటలు సమయం పట్టే అవకాశం ఉన్నదని డాక్టర్లు వివరించారు.ఇటువంటి పరిస్థితుల్లో పూర్తి స్థాయిలో, స్పష్టమైన నిర్దిష్ట సమాచారం ఇవ్వడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపారు. కాగా.. ఖర్చుకు వెనకాడకుండా పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడుకోవడానికి పార్టీ శాయశక్తులా కృషి చేస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

## శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది..!

**ఇది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ్ ఇచ్చిన భరోసా**

**చీఫ్ జస్టిస్ జస్టిస్ సూర్యకాంత అభిప్రాయం**



**న్యూఢిల్లీ,జులై 27:** నీట్ పేపర్ లీక్ కేసుకు సంబంధించి విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పిస్తుందని, కేవలం నిరసన వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసు బలప్రయోగానికి పాల్పడకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.జులై 20న 'సంసద్ చలో' కార్యక్రమంలో భాగంగా నీట్ పేపర్ లీక్ కేసుపై న్యాయం కోరుతూ విద్యార్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని కోరుతూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగబద్ధ హక్కులపై కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పౌరులకు కల్పించిందని పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాలను

2వ పేజీలో...

**జననినాదం,మధిర27:** మధిర నియోజకవర్గ బీఎల్ఏలు, వారి కుటుంబ సభ్యులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం నాడు సమావేశం నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును కాపాడటమే ప్రజాస్వామ్యానికి అసలైన పునాది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పనిచేస్తున్న బీఎల్ఏలందరికీ ప్రత్యేక అభినందనలు. ప్రతి అర్హుడి ఓటు హక్కు సురక్షితంగా ఉండేలా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా పనిచేయాలని అన్నారు.మధిర నియోజకవర్గంలో ఇప్పటికే 90 శాతం ఓటర్ల మ్యాపింగ్ పూర్తయింది. మిగిలిన ప్రక్రియను కూడా బూత్ల వారీగా సమన్వయంతో పూర్తి చేసి వంద శాతం నమోదు లక్ష్యాన్ని సాధించాలి. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ప్రతి బీఎల్ఏకు, వారికి అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. మీ పిల్లల విద్య, ఉద్యోగ అవకాశాల్లో మా పూర్తి సహకారం ఉంటుందని అన్నారు.



## బీఎల్ఏలతో ఉపముఖ్యమంత్రి భట్టి భేటీ

## సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

**కాంగ్రెస్ వచ్చినా మారని పరిస్థితి**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**



**న్యూఢిల్లీ, జూలై27:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర ఎన్టీపీసీ 5 బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణిడి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్. కేసీఆర్పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

...మిగతా 2 లో...

# విద్యారంగాన్ని ధ్వంసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి...

వని-జి) యువత దృష్టిని మళ్లించడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయస్సును 25 నుండి 21 ఏళ్లకు తగ్గించాలనే కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు విమర్శించారు. రాజ్యాంగ నిర్మాతలు, ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు శాసనసభ్యుడికి అనుభవం అవసరమనే దూరదృష్టితోనే 25 ఏళ్ల వయస్సును నిర్ణయించారని, ఇప్పుడు సీఎం చేస్తున్నది కేవలం మభ్యపెట్టే రాజకీయం (డైవర్షన్ పాలిటిక్స్) మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ రోజు బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీకి నిజంగా యువతకు అవకాశాలు ఇవ్వాలనే చిత్తశుద్ధి ఉంటే, ముందుగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవి నుండి మల్లికార్జున్ ఖర్గేని తప్పించి, ఆ బాధ్యతలను ఏదేని యువ నాయకుడికి అప్పగించాలని సవాల్ విసిరారు. తమ బీజేపీ ఇప్పటికే శ్రీ నితిన్ నబిన్ గారిని జాతీయ అధ్యక్షుడిగా నియమించి యువతకు తగిన ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేశారు. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా విద్యార్థులు, యువతకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు కళాశాలల్లోనే నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా తెలంగాణలోని 17 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నిధుల కొరత (ఈబీనిట అతీబీనిఇష్ట్ర), అధ్యాపకుల కొరత (ఈజీఇబీశ్రీబిఎ అతీబీనిఇష్ట్ర)తో తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలకు రూ.1,000 కోట్లు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రూపాయి కూడా విడుదల చేయలేదు. ఉపాధ్యాయులకు జీతాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక విద్యా వ్యవస్థ కుదేలైందని రాంచందర్ రావు గారు మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ.. యువతకు 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి, విద్యాభరోసా కార్డులు, విద్యార్థినులకు ఉచిత స్కూటర్లు, ప్రైవేట్ ఉద్యోగాల్లో 75% స్థానికులకు రిజర్వేషన్లు, యూత్ కమిషన్, ఎంప్లాయిమెంట్ సపోర్ట్ సిస్టమ్ వంటి ప్రతి హామీ గాలిలో కలిసిపోయిందని విమర్శించారు. విద్యాశాఖను యువ నాయకుడికి అప్పగిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ మాటను కూడా నిలబెట్టుకోలేదని, విద్యాశాఖలో పూర్తిగా విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా నైతిక బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని రాంచందర్ రావు గారు డిమాండ్ చేశారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే విద్యాశాఖ బాధ్యతలను కాంగ్రెస్ యువ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి కి అప్పగించి నిరూపించుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా యువత ప్రధాని మోదీ గారి నాయకత్వంలోని బీజేపీ పైనే విశ్వాసం ఉంచారని, అందుకే బీజేపీ అతిపెద్ద రాజకీయ శక్తిగా నిలిచిందని పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి, 'మిస్సైల్ మ్యాన్' డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా రాష్ట్ర బీజేపీ తరపున ఎన్. రాంచందర్ రావు గారు ఘనంగా నివాళులర్పించారు. యువత, విద్యార్థుల అభ్యున్నతే కలాం జీవిత లక్ష్యమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం విద్యా వ్యవస్థపై దృష్టి సారించి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని రాంచందర్ రావు కోరారు.

# శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు

మొదటిపేజీ తరువాయి...

అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కూడా వెల్లడించింది. నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల వ్యవస్థలో అక్రమాలపై విద్యార్థులు చేపట్టిన నిరసనల సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్, టియర్‌గ్యాస్ ప్రయోగించారంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.'శాంతియుత నిరసన హక్కు రాజ్యాంగంలో పొందుపరచబడింది. అది సంపూర్ణంగా హామీ ఇవ్వబడిన హక్కు. దాన్ని ఎవరూ నిరాకరించలేరు. కేవలం ఆందోళనలు జరుగుతున్నాయనే కారణంతో పోలీసుల అతిగా బలప్రయోగాన్ని సమర్థించలేం. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేయాలనుకుంటే అందుకు ఒక నిర్దిష్ట ప్రోటోకాల్ ఉండాలి. అలాంటి నిరసనలకు తగిన స్థలాన్ని కూడా కల్పించాలి. అందులో ఎలాంటి అభ్యంతరం లేదు. అయితే సంఘవిద్రోహ శక్తులు చొరబడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. ఇది దేశవ్యాప్తంగా వర్తించే అంశం. ఒకే విధమైన ప్రోటోకాల్ అవసరం ఉంది. ఎవరి బాధ్యతలు ఏమిటి? ఎలాంటి తప్పనిసరి మార్గదర్శకాలు ఉండాలి అనే విషయాలను పరిశీలిస్తాం. ఈ ప్రక్రియలో స్వీయ క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమైనది" అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. పోలీసుల భద్రత కూడా ముఖ్యమేవిచారణ సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దాడులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీనియర్ న్యాయవాదులు గోపాల్ శంకరనారాయణన్, కాలిన్ గోన్సాల్వేస్, వికాస్ సింగ్ వాదనలు వినిపించారు. మరోవైపు విచారణ సందర్భంగా నిరసనల్లో కొందరు పోలీసు సిబ్బందిపై కూడా దాడులు జరిగాయని ఒక న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి జోయ్‌మాల్య బాగ్చి, "వారు ఎవరైనా సరే, ప్రతి ఒక్కరి ప్రాణం విలువైనదే. పోలీసు సిబ్బంది భద్రత కూడా అంతే ముఖ్యమైనది. వారికి తగిన భద్రత ఎందుకు కల్పించలేదో రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరే అంశాన్ని కూడా పరిశీలిస్తాం" అని అన్నారు. పోలీసుల కుటుంబ సభ్యులు దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్‌ను కూడా ఇతర పిటిషన్లతో కలిసి విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది.

# పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన

మొదటిపేజీ తరువాయి...

దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందికులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. తపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణల తో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇప్పటివరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టేవి. కానీ ఇకపై ఇలాంటి అక్రమాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్ఎఫ్) ప్రత్యేక దర్యావు రేపట్టనుంది. ఇప్పటివరకు దర్యాప్తు పూర్తి చేసేందుకు నిర్దిష్ట గడువు ఉండేది కాదు. కొత్త బిల్లు ప్రకారం.. రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేయడం తప్పనిసరి కానుంది. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్డులు ఏర్పాటు కానున్నాయి. రోజువారీ విచారణలో భాగంగా కేసులను మరింత వేగంగా పరిష్కరించనున్నారు. కొత్త బిల్లు ప్రకారం... కేసునమోదయ్యాక మూడు నెలల్లో తీర్పును వెలువరించాలి. హైకోర్టులో అప్పీల్ కాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు నిర్ణయించారు. అప్పీల్ పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. పరీక్షల్లో పారదర్శకతను పెందడం సహా ప్రశ్నపత్రాల వేడికలను పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కట్టుపెట్టమైన చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పలుమార్లు చెప్పారు. నయా టెక్నాలజీ ద్వారా పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం సహా సాంకేతిక సంస్కరణలు, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులపై సిఫార్సులు చేసేందుకు నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది కేంద్రం. దీంతో పాటు కేంద్ర విద్యాశాఖ లోనూ మార్పులు కోటుచేసుకున్నాయి. నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు. కాగా.. పరీక్షల అక్రమాలపై కేంద్రం ఇప్పటికే పాలనాపరమైన చర్యలు ప్రారంభించింది. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్ఐఏ)లో 47 మంది అధికారులను తొలగించినట్లు సమాచారం. అలాగే పరీక్షల నిర్వహణ విధానంలో మార్పులు, బెట్సోర్సింగ్ వ్యవస్థలో సంస్కరణలు, సాంకేతిక భద్రతా చర్యలనుకట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణబించింది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ నేడు ఈ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళనల నడుమే ఈ బిల్లు సభ ముందుకు వచ్చింది. అనంతరం లోకసభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ బిల్లుపై సూచనలను మధ్యాహ్నం ఒంటిగంటల వరకు సమర్పించవచ్చని స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు తెలిపారు. అలా సవివర చర్చకు తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ బిల్లు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని, దీనిపై చర్చ నుంచి దృష్టి మళ్లకుండా చూడాలని విపక్షాలకు సూచించారు. మరోవైపు, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ఇదంతా పైపై మెరుగు అని మండిపడ్డాయి, అదే సమయంలో ధర్మేంద్ర ప్రధాన్కు పార్లమెంట్లో ఘన స్వాగతం పలకడాన్ని తప్పుపట్టాయి. జులై 20న 'చలో సంసద్' పేరిట చేపట్టిన నిరసనల్లో విద్యార్థులపై బారీఛార్జి చేయడాన్ని ఖండించాయి. దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. నీటి సహా పలు పరీక్షల పేవర్లు లీక్ కాపడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. దాంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చింది.

# శాంతియుత నిరసనలు తెలిపేహక్కు ఉంది..!

మొదటిపేజీ తరువాయి...

శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేసింది. అలాగే, కేవలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ లేదా బలప్రయోగాన్ని సమర్థించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరపాలని పిటిషనర్లు కోరారు. ఈ ఘటనలో పోలీసులు అనుసరించిన విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు ఒక ప్రజాస్వామ్య మార్గమని, అలాంటి సందర్భాల్లో చట్టాన్ని అమలు చేసే సంస్థలు కూడా రాజ్యాంగబద్ధ హక్కులను



గౌరవిస్తూ వ్యవహరించాలని అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు నిరసన హక్కు, పోలీసుల చర్యల పరిమితులపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి.

# పోలీసు శాఖలో కృత్రిమ మేధస్సు

**సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై శిక్షణ**

**పీటీసీలో కార్యక్రమాన్ని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం**



**కరీంనగర్ 27:** ఆధునిక సాంకేతికతతో నేర నియంత్రణ, దర్యాప్తులో మరింత సామర్థ్యం పెంపే లక్ష్యంతెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ పిటిసి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసు శాఖ కూడా అదే స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధస్సు ఏఐ డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, స్మార్ట్ సర్వైలెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేరాల నియంత్రణ, దర్యాప్తు, ప్రజా భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2018, 2020 మరియు 2024 బ్యాచ్‌లకు చెందిన కానిస్టేబుళ్లకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో మూడు కమిషనరేట్లు నిజామాబాదు,కరీంనగర్, సిద్దిపేట ఆరు జిల్లాలకు ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, సిరిసిల్ల, కామారెడ్డి, ఆసిఫాబాద్ చెందిన పోలీసు సిబ్బందికి మొత్తం 11 దశల్లో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ప్రతి దశలో 80 మంది కానిస్టేబుళు పాల్గొంటారని, ప్రతి బ్యాచ్‌కు ఐదు రోజుల పాటు శిక్షణ నిర్వహించనున్నట్లు వివరించారు. శిక్షణలో భాగంగా ఏఐ ఆధారిత పోలీసింగ్, డిజిటల్ సాక్ష్యాల నిర్వహణ, సైబర్ నేరాల గుర్తింపు మరియు నివారణ, స్మార్ట్ సర్వైలెన్స్ వ్యవస్థలు, దర్యాప్తులో సాంకేతిక వినియోగం, డేటా విశ్లేషణ, నైతిక విలువలు, గోప్యతా నిబంధనలు, చట్టపరమైన అంశాలపై నిపుణులచే ప్రాయోగిక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది సాంకేతికంగా మరింత నైపుణ్యం సాధించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించే విధంగా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. తెలంగాణ పోలీసు శాఖను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సాంకేతికంగా మరింత బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ ఏసీపీ గంగాధర్, ఏసీపీ లు విజయపాల్ రెడ్డి, బి. నారాయణ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# "ఏం చేస్తారో చేయండి.. మా పెద్దిని కాపాడండి"

మొదటిపేజీ తరువాయి...

ఐసీయూలో వైద్య చికిత్స విధానాన్ని పరిశీలించిన అనంతరం, కుటుంబ సభ్యుల వద్దకు చేరుకున్న కేసీఆర్, వారికి భరోసాను, ధైర్యాన్ని అందించారు. డాక్టర్ల కృషితో, దేవుని దయతో, ప్రజల ఆశీర్వాదంతో ఆయన కోలుకుంటాడని కేసీఆర్ విశ్వాసాన్ని ప్రకటించారు. ఆందోళన చెందవద్దని భార్యాపిల్లలకు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి గుండె ధైర్యం నింపారు. అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తామని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. దాదాపు 45 నిమిషాల పాటు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన కేసీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "మీరేం చేస్తారో చేయండి.. కానీ మా పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడండి" అంటూ డాక్టర్లకు కేసీఆర్ చేతులెత్తి నమస్కరించారు. కాగా.. అమెరికా తదితర విదేశాల నుంచి డాక్టర్లతో మాట్లాడుతూ అవసరమైన సలహాలు తీసుకుంటూ, అత్యున్నత స్థాయి సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వ్యవస్థలతో, సీనియర్ డాక్టర్లతో చికిత్సను అందిస్తున్నామని డాక్టర్లు తెలిపారు. ఎప్పటికప్పుడు ఎంఆర్ఐ తదితర అవసరమైన పరీక్షలు చేస్తూ, డాక్టర్ల బృందం చేత సమావేశాలు నిర్వహించుకుంటూ నిర్ణయాలు తీసుకుంటూ, ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచే దిశగా అత్యున్నత చికిత్స అందిస్తున్నామని, డాక్టర్లు తెలిపారు. తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, దవాఖాన డైరెక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటి, ఎండి ఏఎస్ రావు, జెఎస్ రావు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు... భార్య స్వప్న, కొడుకు నిదర్శన్ రెడ్డి, కూతురు ధర్మిష్ట, అన్నలు శ్రీనివాసరెడ్డి, రవీందర్ రెడ్డి, చెల్లెలు స్వాతి తదితరులతో మాట్లాడిన కేసీఆర్, వారికి ధైర్యాన్ని భరోసాను నింపారు. కేసీఆర్ తో పార్టీ ముఖ్యులు మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, రాజయ్య, వేముల ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, పద్మారావు గౌడ్, వినోద్ కుమార్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్, పార్టీ నాయకులు మాలోత్ కవిత, బాల్క సుమన్, గ్యాదరి బాలమల్లు, సతీష్ రెడ్డి, రజిని సాయి చంద్, పల్లె రవికుమార్, రాజాం యాదవ్, వాసుదేవరెడ్డి, గజ్జెల నగేష్, చిరుమల్ల రాకేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమేమా ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి...

ఖాళీ కడుపుతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాదాలపై ఏకాగ్రత చూపలేకపోతున్నారని, వారి అభ్యాస సామర్థ్యాన్ని పెంచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సహజ వనరులు ఎంత ముఖ్యమో, మానవ వనరులు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్న డిప్యూటీ సీఎం.. మానవ వనరుల అభివృద్ధిపై పెట్టుబడి పెడితేనే రాష్ట్ర చేశు అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించడం చిన్న విషయం కాదని, ఇది దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో కూడా అరుదైన కార్యక్రమమని వ్యాఖ్యానించారు. ఈ పథకాన్ని రాబోయే మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు కాగి జావ అందించేలా మెనూను రూపొందించామని వెల్లడించారు. పాలన అంటే అధికారం చెలాయించడం కాదని.. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన పాలన అని భట్టి విక్రమార్క అన్నారు. అందిరమ్మ ఇళ్లను లబ్దిదారులకు అందించిన సమయంలో వారి కళ్లలో కనిపించిన ఆనందమే ప్రభుత్వ పనితీరుకు నిజమైన గుర్తింపు అన్నారు. మధిర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ దేశామని, మహిళలకు ప్రతి ఏడాది రూ.20 మే కోట్లవడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వెల్లడించారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా అభివర్ణించడం సరైంది కానని.. అలా మాట్లాడేవారు పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యానిస్తున్నారని భట్టి విమర్శించారు. మధిర ప్రజలు తనను గెలిపించడంతోనే కాంగ్రెస్ పార్టీ తనకు డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అల్పాహార పథకం కేవలం మరీద నియోజకవర్గానికే పరిమితం కాదని, తెలంగాణలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశంబారీగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

మొదటిపేజీ తరువాయి...

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వింత ప్రవర్తన, మొండి వైఖరి వల్లే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోయిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బొగ్గు గనులను పారదర్శకంగా వేలం పాట ద్వారా కేటాయించాలని ఆదేశించినప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. నూతన బొగ్గు బ్లాకులు లభించక, ఆదాయ మార్గాలు మూసుకుపోయి సింగరేణి వెనుకబడిపోవడానికి కేసీఆర్ ద్రోహమే కారణమని ఆయన ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, గతంలో కేంద్రం ఇచ్చే రూ. 525 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. 20156 ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినప్పటికీ, నాటి కేసీఆర్ ప్రభుత్వం ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, ఇటీవల ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చొరవ తీసుకుని నైని కోల్ బ్లాక్ కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులను ఇప్పించినట్లు వెల్లడించారు. అలాగే తాడిచర్ల-2 బ్లాక్ ను కనీసంకూడా కేంద్రం సింగరేణికి కేటాయించిందని, మణుగూరులోని ఒక బ్లాక??ను వేలంలో ఉంచామని తెలిపారు. అయితే ఈ వేలంలో సింగరేణికి పోటీగా తెలంగాణ జెన్కో పాల్గొనడం పై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జెన్కో టెండర్ నుంచి తప్పుకుని, ఆ బ్లాకులు సింగరేణికి దక్కేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై సీఎంకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఈ మూడు కొత్త బ్లాకులు సింగరేణికి దక్కితే సుమారు 6,500 మందికి ఉద్యోగావకాశాలు రావడంతో పాటు, 830 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి, దాదాపు రూ. 1.95 లక్షల కోట్ల టర్నోవర్తో సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ పరీక్షల చట్టం గురించి మాట్లాడుతూ.. 2024లోనే ఎలాంటి డిమాండ్లు, నిరసనలు లేకపోయినా ముందస్తు జాగ్రత్తగా ఈ యాంటీ-పేపర్ లీక్ బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా పేపర్ లీకేజీలకు పాల్పడాలంటే భయపడేలా, గుండెలాగిపోయే స్థాయిలో అత్యంత కఠినమైన నిబంధనలతో ఈ చట్టాన్ని రూపొందించామని చెప్పారు. విద్యా వ్యవస్థలో మార్పుల కోసం ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా స్వాగతిస్తుందని భావిస్తే,వారు చట్టాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం విచారకరమన్నారు. ఫలితాలు వచ్చిన వేళ నిరాశతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారిలో ధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చివరగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన దాడి ఘటన తీవ్ర బాధాకరమని, దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణ జరుపుతోందని కిషన్ రెడ్డి వేర్కొన్నారు.

# మీటింగ్‌కు టీచర్.. పాఠశాలకు తాళం

**కోలంగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘటన**

**రోజంతా ఆటల్లో చిన్నారులు.. ప్రత్యామ్నాయ బోధనపై ప్రశ్నలు**





**జననినాదం,వాంకిడి/ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 27:** వాంకిడి మండలం కోలంగూడ (చిచ్ పల్లి) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం పాఠశాల మూసి ఉండటంతో విద్యార్థులు రోజంతా ఆటలతో కాలక్షేపం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు అధికారిక సమావేశానికి హాజరుకావడంతో పాఠశాలకు రాలేదని సమాచారం. అయితే ప్రత్యామ్నాయంగా బోధన నిర్వహించేందుకు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంపై తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు తాళం వేసి ఉండటంతో కొంతసేపు వేచి చూసి తిరిగి గ్రామంలో ఆటలాడుతూ కనిపించారు. ఈ విషయం మీడియా దృష్టికి రావడంతో వెలుగులోకి వచ్చింది. ప్రధానోపాధ్యాయురాలిని ఫోన్‌లో సంప్రదించగా తాను అధికారిక సమావేశానికి హాజరయ్యానని తెలివినట్లు తెలిసింది. సమావేశాలకు హాజరుకావాల్సిన పరిస్థితులు ఉన్నప్పటికీ, విద్యార్థుల చదువుకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఒక రోజు బోధన కోల్పోవడం ప్రాథమిక తరగతుల విద్యార్థుల అభ్యాసంపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై మండల విద్యాధికారి, జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి, పాఠశాల మూసివేతకు గల కారణాలను గుర్తించి, నిర్లక్ష్యం తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యామ్నాయ బోధన వ్యవస్థను పటిష్ఠం చేయాలని కోరుతున్నారు.

# పోడు రైతులకు న్యాయం చేస్తాం

**అటవీ శాఖ మంత్రితో మాట్లాడతానన్న డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



**పోడు రైతుల సమస్యలు డీసీసీకి మొరపెట్టుకుంటున్న దృశ్యం**

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 27:** జిల్లాలో పోడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హామీ ఇచ్చారు. కెరమెరి మండలం సుర్ధాపూర్ గ్రామంలోని పోడు భూములను సోమవారం సందర్శించిన ఆమె, రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, పోడు భూముల్లో ఇప్పటికే విత్తనాలు వేశామని, ప్రస్తుతం ఎరువులు వేయడానికి వెళ్లినా అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూముల చుట్టూ కందకాలు తవ్వడంతో సాగు పనులు పూర్తిగా నిలిచిపోయాయని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.

రైతుల సమస్యలను విన్న సుగుణక్క మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న భూముల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. అటవీ అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి, సాగు పనులకు ఆటంకాలు కలగకుండా చూడాలని సూచించారు. సుర్ధాపూర్ పోడు రైతుల సమస్యను రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి, రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్, బోలపటార్ సర్పంచ్ బోలపటార్ సర్పంచ్ రాథోడ్ మారుతీ, అయూబ్, మహమ్మద్, ఉప్పుల శ్రీనివాస్, గూర్నులే శంకర్, దొడ్డాజీ, పాలకుర్తి శ్రీనివాస్, శైలని జిలాని, మహబూబ్, శంకర్, నాన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోను ఎదుర్కోవాలంటే ఇంకుడు గుంతలే మార్గం

**మహిళ సంఘాలతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ కె.హరిత**





**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 27:** జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు, ఫారం పాండ్లు, సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. ఈ పనుల్లో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేసి అధిక సంఖ్యలో కూలీలను పనులకు తీసుకురావాలని సూచించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాంతో కలిసి సెర్ప్ ఏపీఎంలు, సామాజిక సమన్వయకర్తలతో ఎల్‌నినో ప్రభావం, ఫారం పాండ్లు, సామాజిక ఇంకుడు గుంతలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ తదితర అంశాలపై ఏర్పాటు చేసినసమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలో ఇంకేలా ఫారం పాండ్లు, పంట కుంటలు, ఊట కుంటలు, సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణాలను వి.బి.జి. రామ్‌జీ పథకం కింద వేగవంతం చేయాలని ఆదేశించారు. వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు, పప్పుధాన్యాలు, కూరగాయల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. దీంతో రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని తెలిపారు.

ఆగస్టు 15లోపు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి రెండు జతల ఏకరూప దుస్తులు అందజేయాలని, నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వీఓ పరిధిలో 15 స్వయం సహాయక సంఘాలు ఉండేలా చర్యలు తీసుకుని, కొత్త సభ్యులను చేర్చి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

అనంతరం రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ సందర్శించి విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల్లో వరి సాగు వల్ల నష్టాలు ఎదురయ్యే అవకాశమున్నందున రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి మిలింద్, సెర్ప్ ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం

**అధికారులకు అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ సూచన**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 27:**పజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ పట్టాలు, పాసుపుస్తకాల జారీ, మీ-సేవ కేంద్రం ఏర్పాటు, భూముల ఆక్రమణ నివారణ, వారసత్వ ఉద్యోగం, దివ్యాంగుల పింఛన్, ఆసరా పింఛన్, వ్యవసాయ భూముల నక్షా జారీ తదితర సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని, పెండింగ్‌లో ఉంచకుండా సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యను ఆయుధంగా మలుచుకొని లక్ష్యాలను సాధించాలి

**ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందోర్ మహేందర్**

**విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ**



**జననినాదం,సిరికొండ 27:** విద్యార్థులు విద్యను బలమైన ఆయుధంగా మలుచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందోర్ మహేందర్ అన్నారు. సోమవారం మండలంలోని సూర్యాపేట్ గ్రామంలోని టిడబ్ల్యూపీఎస్ పాఠశాలలో ఆయన విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిళ్లు, నోట్స్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. విద్యే జీవితానికి బలమైన పునాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ గౌరవ అధ్యక్షుడు పోయం బారిక్‌రావు, ఆదివాసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు మెస్రం నగేష్, ఏఎంసీ డైరెక్టర్ ప్రకాష్, కొండాపూర్ సర్పంచ్ పట్టెపు లక్ష్మణ్, కుంటగూడ సర్పంచ్ కుమ్రం మీరాబాయి యాదోరావ్, గేడం చంపత్‌రావు పటేల్, చిక్రం మాన్కు, దుర్వ నారాయణ, ఉపాధ్యాయురాలు ప్రియాంక, అంగన్‌వాడీ టీచర్ కౌసల్య, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం మొక్కను నాటి సంరక్షించాలి

**సర్పంచ్ మడావి పార్వతి అంబారావు**



**జననినాదం, తిర్యాణి 27:** గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి కుటుంబం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని ఎదులపాడ్ గ్రామ సర్పంచ్ మడావి పార్వతి అంబారావు అన్నారు. సోమవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ప్రతి ఇంటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు నాటే మొక్కలే రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతమవుతాయని పేర్కొన్నారు. గ్రామాన్ని పచ్చని గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కొట్టె అశోక్, మల్టీ పర్పస్ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


# వాగులు దాటి లొయ గ్రామానికి వైద్య బృందం

**క్లిష్ట పరిస్థితుల్లోనూ గిరిజనులకు వైద్య సేవలు**



**జననినాదం,తిర్యాణి 27:** రహదారి సౌకర్యం లేని మారుమూల గిరిజన గ్రామమైన లొయలో సోమవారం వైద్య బృందం కాలినడకన చేరుకుని వైద్య శిబిరం నిర్వహించింది. గంభీరావుపేట సబ్‌సెంటర్ పరిధిలోని లోయ గ్రామానికి చేరుకోవడానికి వైద్య సిబ్బంది వాగులు, నీటి ప్రవాహాలు, అటవీ మార్గాలను దాటి వెళ్లి గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు హీమోగ్లోబిన్ (హెచ్‌బీ) పరీక్షలు నిర్వహించారు. గత ఏడాది గ్రామంలో అధిక సంఖ్యలో జ్వర కేసులు నమోదైన నేపథ్యంలో రాపిడ్ ఫీవర్ సర్వే చేపట్టారు. అలాగే ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రేయింగ్ (ఐఆర్ఎస్) కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తిర్యాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డీడీఓ డా. పల్లవి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యమన్నారు. సీజనల్ వ్యాధుల నివారణ, పరిశుభ్రత, వ్యక్తిగత పారిశుద్ధ్యం, దోమల నిర్మూలనపై గ్రామస్తులకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యులు డా. కౌటిల్య, సూపర్వైజర్లు శ్రీనివాస్, రత్నమాల, పీఎం-జన్‌మన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 27:** జిల్లా కేంద్రంలోని న్యాయస్థాన కార్యాలయంలో జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శారదాదేవిని సోమవారం జిల్లా కలెక్టర్ కె.హరిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం ప్రాధాన్యంపై వారు సంక్షిప్తంగా చర్చించారు. కార్యక్రమంలో న్యాయస్థాన అధికారులు, జిల్లా యంత్రాంగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రేకుల షెడ్ల నిర్మాణం

**పంగిడిమాద సర్పంచ్ ఆత్రం రాధా**



జననినాదం,తిర్యాణి 27: పంగిడిమాద గ్రామపంచాయతీ పరిధిలోని పేందూగూడలో ఉన్న శ్రీ జంగుబాయి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రేకుల షెడ్ల నిర్మాణ పనులను చేపట్టినట్లు పంగిడిమాద సర్పంచ్ ఆత్రం రాధా అన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన జంగుబాయి ఆలయానికి ఏడాది పొడవునా భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని రేకుల షెడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు చొరవతో ఈ పనులు మంజూరుకావడం అభినందనీయమన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మందగూడ సర్పంచ్ తుంరం గోపాల్, నాయకులు పేందర్ మధుకర్, ఆత్రం రాంషావ్ పటేల్, పేందూగూడ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 27:** వర్షాకాలం దృష్ట్యా మున్సిపల్ పరిధిలోని డివిజన్లు/ వార్డులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్యతో కలిసి మున్సిపల్ కమిషనర్లతో అభివృద్ధి పనుల వేగవంతం, పారిశుధ్య పనుల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పారిశుద్ధ నిర్వహణలో ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించాలని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. వార్డులలో వీధి దీపాలు లేని ప్రాంతాలను గుర్తించి వెంటనే ఏర్పాటు చేయాలని, దోమల వృద్ధిని నివారించే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమన్వయంతో మున్సిపల్ పరిధిలోని ఆసుపత్రులలో అవసరమైన వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసే విధంగా కార్యాచరణ అమలు చేయాలని, అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన నీటి ట్యాంకులు, పైప్ లైన్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. నగర అభివృద్ధి నిధులతో కేటాయించిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలోని పన్ను బకాయిలను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 27:** ఉపాధ్యాయులకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి మండల విద్యాధికారి తిరుపతి రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాస స్థాయిని మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం, కార్యాచరణ ఆధారిత బోధన, వినూత్న బోధనా పద్ధతుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి విద్యార్థిలో నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. 2026--27 విద్యా సంవత్సరంలో జిల్లాలో ఎంపికైన ఫౌండేషన్ పాఠశాలల్లో ఎఫ్.ఎల్.ఎం. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. పి.జి.ఐ. సూచికలలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. 3 రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణలో బోధన--అభ్యాస ప్రక్రియను మరింత ప్రభావవంతంగా రూపొందించడం, విద్యార్థులలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించడం, తరగతి గది నిర్వహణలో ఆధునిక విధానాలను అమలు చేయడం వంటి అంశాలపై మాస్టర్ ట్రైనర్లు, నిపుణులు సమగ్ర అవగాహన కల్పిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎ.ఎం.ఓ. జంబోజు సత్తయ్య, హాజీపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఎంఐఎస్ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు, ఫౌండేషన్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికులకు కనీసం 10 వేల పెన్షన్ ఇవ్వాలి

**- కేంద్రాన్ని కోరిన మంత్రి వివేక్, ఎంపి వంశీకృష్ణ**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 27:** న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర గనులు మరియు కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి కీలకమైన తాడిచెర్ల-2 బొగ్గు గని ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్టు ఆలస్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేయడానికి కేంద్రం సహకరించాలని కోరారు. స్థానికులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యంతాడిచెర్ల-2 ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు కనీసం 1000 ఉద్యోగాలు కల్పించాలని, ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలకు చెందిన యువతకు ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం, పునరుద్ధరణ ప్యాకేజీ కింద సమగ్ర సౌకర్యాలు కల్పించాలని కోరారు.

**రిటైర్డ్ సింగరేణి కార్మికుల పెన్షన్ పెంపు**

సింగరేణి సంస్థలో పదవీ విరమణ పొందిన కార్మికులు ప్రస్తుతం తక్కువ పెన్షన్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, వారికి కనీస నెలవారీ పెన్షన్ ?10,000 అందేలా కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. గనుల అభివృద్ధిపై చర్చసింగరేణి సంస్థ అభివృద్ధి, బొగ్గు గనుల విస్తరణ, గనుల ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా కేంద్ర మంత్రితో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.

**సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**

ఈ అంశాలపై స్పందించిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తాడిచెర్ల-2 ప్రాజెక్టు వేగవంతం, స్థానిక యువతకు ఉద్యోగాల కల్పన, =ఽ= ప్యాకేజీ అమలు, సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ అంశాలను సంబంధిత శాఖలతో చర్చించి సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

# రైతు బజార్ లో అధికారుల పరిశీలిన




**జగిత్యాల27:** జగిత్యాల పటణంలోని రైతు బజార్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, మున్సిపల్ కౌన్సిలర్ అరవ లక్ష్మి సంయుక్తంగా రైతు బజార్ను పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతు బజార్ వెలుపల రహదారిపై కూర్చొని కూరగాయలు విక్రయిస్తున్న రైతులతో అధికారులు మాట్లాడారు. అనంతరం వారిని రైతు బజార్ లోపలికి వెళ్లి విక్రయాలు నిర్వహించాలని సూచించి, లోపలికి పంపించారు. రైతు బజార్లో ఉన్న హోల్‌సేల్ వ్యాపారులతో అధికారులు చర్చించారు. హోల్‌సేల్ వ్యాపారులు ఒక వైపు మాత్రమే వ్యాపారం నిర్వహించేలా, రైతులకు ప్రత్యేకంగా స్థలం కల్పించి వారు రైతు బజార్ లోపలే విక్రయాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రజలకు కూడా అసౌకర్యం లేకుండా రైతు బజార్లో క్రమబద్ధమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ అధికారులకు ఆదేశించారు. రైతులు కూడా రహదారులపై కాకుండా రైతు బజార్ లోపలే విక్రయాలు నిర్వహించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, టీపీబీఓ శ్రీకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ చందు, రాజేష్, రవి, అరుణ్, రమేష్, అశోక్, లక్ష్మీనారాయణ, విష్ణు, వివేక్ తదితర మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల కు సహకరించండి

**నాయకులకు వినతిపత్రం**

**కౌతాళం27:** అఖిల భారత విద్యార్థి సమైఖ్య టంమోఈఊ ఆధ్వర్యంలో కర్నూల్ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుబసవరాజ్ మరియు మండల అధ్యక్షులు సాయి వర్మ మాట్లాడుతూ కౌతాళం మండల కేంద్రంలో గురుకుల హాస్టల్ ను ఏర్పాటు చేయాలని సోమవారం మంత్రాలయం నియోజకవర్గం నాయకులు రాఘవేంద్ర రెడ్డి మరియు కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు కు వినతిపత్రం అందజేశారు. గురుకుల హాస్టల్ ను ఏర్పాటు చేయకపోతే విద్యార్థులతో కలిసి భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఏ ఐ ఎస్ ఎఫ్ డిమాండ్ చేశారు. నాయకులు స్పందిస్తూ గురుకుల హాస్టల్ ను కౌతాళం మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎస్ ఎఫ్ మండల నాయకులు గంగారాం, ఖాదర్ మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

**ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**: డీఏఓ వెంకట్**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 27:** ఎల్‌నినో ప్రభావంతో జూలై, ఆగస్టు నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. వెంకట్ సూచించారు. కెరమెరి మండలంలోని కేస్లాగూడ రైతు వేదికలో సోమవారం ఎల్‌నినో ప్రభావంపై ఇన్‌పుట్ డీలర్లు, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాధార ప్రాంతాల్లో వరి సాగును వీలైనంత వరకు తగ్గించి, కంది, మినుములు, పెసర వంటి పప్పుధాన్యాలు, జొన్న, సజ్జ, కొర్రలు, మొక్కజొన్న వంటి చిరుధాన్యాలు, నువ్వులు, పల్లీలు, సూర్యకాంతి వంటి నూనెగింజల పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో మాత్రమే వరి సాగు చేపట్టాలని తెలిపారు. ఆగస్టు 20 వరకు పత్తి, కంది, పెసర వంటి పంటలు, అనంతరం నువ్వులు, జొన్న, సజ్జ వంటి పంటలు సాగు చేయడం అనుకూలమని వివరించారు. ఇన్‌పుట్ డీలర్లు ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయించరాదని, పారాక్వాట్, మోనోక్రోటోఫాస్, గ్లైఫోసేట్ వంటి నిషేధిత లేదా నియంత్రిత పురుగుమందులను విక్రయించవద్దని హెచ్చరించారు. గడువు ముగిసిన మందుల విక్రయంపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బిల్లు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు నిర్వహించడంతో పాటు ప్రతి కొనుగోలుపై రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 2026 అత్యవసర (కాంటింజెన్సీ) పంటల ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించిన అధికారులు, పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, ఎరువుల మోతాదులు, భూసార పరీక్షలు, పీహెచ్ స్థాయిల ఆధారంగా పాటించాల్సిన సాగు విధానాలపై సాంకేతిక సూచనలు అందించారు. సందేహాలుంటే వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని రైతులకు సూచించారు.

సమావేశంలో మండల వ్యవసాయ అధికారి యుగేందర్, ఎంపీడీవో అంజత్ పాషా, తహసీల్దార్ నాగార్జున, ఎంపీఓ సాయి, వెటర్నరీ వైద్యులు డాక్టర్ సురేష్, ఏపీవో మల్లయ్య, రైతు సంఘంనాయుకులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

**బాధిత రైతులతో మాట్లాడిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 27:** కెరమెరి మండలంలోని సుర్దాపూర్--దనోరా గ్రామాల మధ్య పోడు సాగు భూముల వివాదం నేపథ్యంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సోమవారం బాధిత రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఇప్పటికే విత్తనాలు వేసి పంటలు సాగు చేస్తున్నప్పటికీ కలుపు తీయడం, ఇతర వ్యవసాయ పనులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆమెకు వివరించారు. ఈ పరిస్థితుల వల్ల పంటల నిర్వహణపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్ పోడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను డీసీసీ అధ్యక్షురాలికి వివరించారు. దీనిపై స్పందించిన ఆత్రం నుగుణక్క, రైతులు సాగు పనులు నిరాటంకంగా కొనసాగించేందుకు సంబంధిత అధికారులు సహకారం అందించాలని కోరారు. వ్యవసాయమే రైతుల జీవనాధారమని, వారి ఇబ్బందులను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. పోడు రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చట్టబద్ధమైన పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పోడు రైతులు ఉప్పుల శ్రీనివాస్, శంకర్,పాలకుర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములపై వేధింపులు ఆపాలి

**40--50 ఏళ్లుగా సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి**

**గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. వెంకటాద్రి**



**జననినాదం,ఉట్నూర్ 27:** ఆదివాసులు దశాబ్దాలుగా సాగు చేస్తున్న పోడు భూములపై అటవీ శాఖ అధికారుల వేధింపులను వెంటనే ఆపాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. వెంకటాద్రి అన్నారు. గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. వెంకటాద్రి డిమాండ్ చేశారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40--50 సంవత్సరాలుగా సాగులో ఉన్న భూములకు హక్కు పట్టాలు మంజూరు చేయాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్(యు), జైనూర్, లింగాపూర్, కెరమెరి, వాంకిడి, రెబ్బెన తదితర మండలాల్లో ఆదివాసులు తరతరాలుగా సాగు చేస్తున్న పోడు భూములకు ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదన్నారు. ఫారెస్ట్ అధికారులు పోలీసుల సహకారంతో రైతులను బెదిరిస్తూ, కందకాలు తవ్వి మొక్కలు నాటుతూ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, 2002 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు పొందిన భూముల్లో కూడా సాగు చేయనీయకుండా అడ్డుకుంటున్నారని, పోడు రైతులపై కేసుల భయంతో వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా స్పందించకపోవడం బాధాకరమన్నారు. పోడు భూముల్లో కందకాలు తవ్వడం, మొక్కలు నాటడం వెంటనే నిలిపివేసి, సాగులో ఉన్న భూములకు హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతావత్ రాందాస్ అరెస్టును ఖండిస్తూ ఆయనను వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం తెలంగాణ అమరవీరులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, విజయ్ శర్మల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓపీడీఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివిజన్‌రావు, గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుటికేల శంకర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ధారంగుల ఎల్లయ్య, ఎనుముల నరసయ్య, బోడ కిషన్, ఓపీడీఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అంబాల మహేందర్, పలువురు ఆదివాసి రైతులు పాల్గొన్నారు.

# ఎస్టిపిపిలో సింగరేణి డైరెక్టర్ తిరుమల రావు పర్యటన



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 27:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమల రావు సోమవారం పర్యటించారు. సింగరేణి డైరెక్టర్ కు ప్లాంట్ ఈడి సిహెచ్. చిరంజీవి , జీఎం లు ఎం నరసింహ రావు ,ఎం మదన్ మోహన్ స్వాగతం పలికారు. డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమల రావు ముందుగా 1ఙ 800 మెగావాట్ల ప్లాంట్ కి సంబంధించిన నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించారు. దీనిలో భాగంగా నిర్మిస్తున్న బాయిలర్ పనులను, ట్రాక్ హాపర్ పనులను పరిశీలించారు. అనంతరం వివిధ విభాగాల విభాగాధిపతులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (ఈ అండ్ఎం) ఎం. తిరుమల రావు మాట్లాడుతూ 1ఞ 800 మెగావాట్ల ప్లాంట్ కి సంబంధించిన నిర్మాణ పనుల పట్ల, దీనిలో భాగంగా నిర్మిస్తున్న బాయిలర్ పనుల పట్ల, ట్రాక్ హాపర్ నిర్మాణ పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో ప్లాంటు అధికారులు, ఉద్యోగులు అందరు సమిష్టిగా, కలిసి పనిచేస్తూ, నిర్ణిత సమయానికి మూడో యూనిట్ పనులను పూర్తీ చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటు ఈడి సిహెచ్ చిరంజీవి , ఎస్టిపిపి జీఎం ఎం నరసింహ రావు , జీఎం(పిసిఎస్) మదన్ మోహన్ , సిఎంఒఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతులా , ఎజిఎం (ఈ అండ్ ఎం) సూర్యనారాయణ రాజు , 1ఙ800మెగా వాట్ ప్లాంట్ కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్ , పర్సనల్ విభాగాధిపతి ఎస్వి రాజేశ్వర్ రావు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460